# పుటుక్కు-జర జర-డుబుక్కు-మే

  

మనలో చాలా మందికి తెలిసిన కథే ఇది..కాని ఉన్నట్టు ఉండి గుర్తు రావడంతో ఇలా సమర్పించాలి అనిపించింది. అసలు ఈ మాట - మరి దీని భావమేమి తిరుమలేశా అంటే ?

అనగనగా ఒక ఊర్లో ఒక ఇల్లు ఉంది. దానికి నాలుగుప్రక్కలా పెంకులతో ఏటవాలు ఇంటి కప్పు, మధ్యలో చావడి ఉన్నాయి. ఆ పెంకుల మీద ఒక గుమ్మడి పాదు వ్యాపించి ఉంది. మరి గుమ్మడి పాదు అన్నాక దానికి బోలెడు గుమ్మడికాయలు ఉండాలి కదా..అలాగే ఉన్నాయి.

ఆ ఇంటి కప్పుల్ని ఇల్లుగా చేసుకుని ఆ గుమ్మడి కాయలతో పాటు, ఒక ఎలక కూడా ఉంది. సరే ఒక రోజు చావడిలో ఒక మేకపిల్ల గడ్డి మేస్తూ ఉంది, ఇంతలో మన ఎలుక గారు ఒక గుమ్మడికాయ ని పుటుక్కున కొరికింది. ఆ గుమ్మడి కాయ జర జరా జారుతూ , డుబుక్కున గడ్డి మేస్తున్న మేకపిల్ల మీద పడింది. వెంటనే ఆ మేక పిల్ల మే...మే అని అరిచింది అన్న మాట...

అదీ పుటుక్కు-జర జర-డుబుక్కు-మే కథ

Keywords: Putukku Jara Jara Dubukku Me, Pillala Kathalu

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com